
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం 3-02-2026 | పేజీలు: 16



# ఘరానా లాజిస్టిక్స్ ఫ్రాంచసి మోసగాడు అరెస్ట్

- ఆదిలాబాద్ టూ టౌన్ ఇన్స్ పెక్టర్ కె. నాగరాజు
- ఫ్రాంఛసీలు ఇప్పిస్తానంటూ ప దుల సంఖ్యలో బాధితులని మోసం చేసిన నిందితుడు
- చీజీ లాజిస్టిక్స్ పేరుపై మోసం చేసిన నిందితుడు
- మొత్తం 15 మంది బాధితులు
- రూ.40 లక్షలకు పైగా మోసం
- నిందితుడి మొబైల్ ఫోన్స్ స్వా ధీనం




6లో

ఘరానా లాజిస్టిక్స్ ఫ్రాంచసి మోసగాడు హైదరాబాదులోని మలక్పేట్ కు చెందిన చార్జీ లా జిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ డై రె క్టర్ చిత్తూరి శేఖర్ (37) o/శీ పోతరాజు ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆదిలాబాద్ టు టౌన్ సీఐకే నాగరాజు తెలిపారు. వివరా లు ఇలా ఉన్నాయి.టూ టౌన్ సీఐ కె. నాగరాజు ఆధ్వర్యంలో కేసును చేదించగా, వివరాలను తెలియజేస్తూఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జష్ట్రముఖఓఅ వాశీస్త్రఅర్అఎం ్రాజ్. హ్ంస పేరుతో ఫ్రాంచైజీ ఇస్తానని న మ్మించి ఒకరిని మోసం చేసిన నిందితుడిని టూ టౌన్ ఇన్స్పె క్టర్ కె. నాగరాజు ఆధ్వర్యంలో అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తర లించినట్లు తెలిపారు. ఆదిలా బాద్ టూ టౌన్ పీఎస్‌లో ఫి ర్యాదు చేసిన ఫిర్యాదుదారు డు గాజుల అనిల్, సంజయ్ నగర్ కాలనీ, ఆదిలాబాద్. ఇతడిని ఫ్రాంచైజీ పేరుతో న మ్మించి జష్ట్రముఖఓఅ వాశీస్త్రఅర్అఎం ్రాజ్. హ్ంస లో సభ్యత్వం ఇప్పి స్తానని చెప్పి ముందుగా డబ్బు లు తీసుకుని, సరుకులు సరఫ రా చేయకుండా, మోసం చేసిన ట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.విచారణలో ఫ్రాంచైజీ అగ్రి మెం ట్లు చేసుకుని ముందస్తుగా డబ్బులు తీసుకుని స్వంత అవ సరాలకు వాడుకున్నట్లు

# ప్రజల సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

- ప్రజా సమస్యలపై వెంటనే స్పం దించి, పరిష్కరించేలా కృషి చేయాలి
- సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం లో ప్రజా ఫిర్యా దుల స్వీకరణ
- జిల్లా నలుమూలల నుండి వ చ్చిన 34 మంది ఫిర్యాదుదారు లు
- నేరుగా జిల్లా ఎస్పీకి సమస్య లు తెలియజేసిన ఫిర్యాదు దారులు
- ఫోన్ ద్వారా సంబంధిత అధికా రులను సమస్యల పరిష్కారా నికి ఆదేశాలు జారి

6 లో

# ప్రచారంపై పార్టీలు ఫోకస్

- మున్సిపాలిటీలో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు
- జోరందుకున్న ఇంటింటి ప్రచారాలు
- రెబలుకు బుజ్జగింపులు

మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా రాజకీయ పార్టీల నాయకులు ప్రచారాన్ని ముమ్మరంగా చేపడుతున్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తవడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారంపై దృష్టి సారిస్తున్నారు. ప్రచారానికి తక్కువ సమయం ఉండడంతో అభ్యర్థుల కుటుంబ సభ్యులు కాలనీల్లో తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ వార్డుల అభివృద్ధి దృష్ట్యా ఈ ఎన్నికల్లో తమని ఆశీర్వదించాలని కోరుతున్నారు. మరోపక్క సోషల్ మీడియా మాధ్యమాల్లో సైతం ప్రచారం నిర్వహిస్తున్నారు. గెలుపే లక్ష్యం గా తమ మద్దతు దారులతో కలిసి వ్యూహా లకు పదును పెడుతున్నారు. అన్ని వార్డుల్లో గెలుపు కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ బీజేపీ,ఇతర పార్టీల నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి.

BHARAT RASHTRA SAMITHI
భారత రాష్ట్ర సమితి




# ఖైదీలకు ఉపాధి కల్పనకు ముందడుగు

**భద్రాచలం స్పెషల్ సబ్ జైల్లో అగరబత్తుల తయారీ**

**రామాలయ సమీపంలో హెర్బల్ అగరబత్తుల విక్రయ స్టాల్ ప్రారంభం**

**జైలు సూపరింటెండెంట్ జిడుగు ఉపేందర్**

**భద్రాచలం ,ఫిబ్రవరి 2,ప్రజాజ్యోతి :** జైలు జీవితం గడుపుతున్న ఖైదీలలో సానుకూల మార్పు తీసుకురావడంతో పాటు, విడుదల అనంతరం ఉపాధి పొందేలా చేయాలనే లక్ష్యంతో భద్రాచలం స్పెషల్ సబ్ జైల్లో అగరబత్తుల తయారీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఖైదీలకు జీవనోపాధి కల్పించడమే కాకుండా వారి ప్రవర్తనలో మార్పుకు దోహదపడుతోంది. తాజాగా భద్రాచలంలో హెర్బల్ అగరబత్తుల విక్రయ స్టాల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. భద్రాచలం స్పెషల్ సబ్ జైల్లో రిమాండ్‌లో ఉన్న విచారణ ఖైదీలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో అగరబత్తుల తయారీని ప్రారంభించామని జైలు సూపరింటెండెంట్ జిడుగు ఉపేందర్ తెలిపారు. దేవాలయాల్లో వినియోగించిన పువ్వుల (నిర్మాల్యం)తో ఎటువంటి హానికర పదార్థాలు లేకుండా పూర్తిగా ఆరోగ్యకరమైన హెర్బల్ అగరబత్తులను తయారు చేస్తున్నామని చెప్పారు. ఈ అగరబత్తులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి పట్టణంలోని రామాలయ ప్రాంతంలో విక్రయ స్టాల్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఉత్తర ద్వారం సమీపంలో ఏర్పాటు చేసిన హెర్బల్ అగరబత్తుల స్టాల్‌ను ఆయన ప్రారంభించారు. విచారణలో ఉన్న ఖైదీలలో పరివర్తన తీసుకురావాలనే లక్ష్యంతో వారికి చేతి పనుల్లో శిక్షణ ఇస్తున్నామని, అందులో భాగంగా అగరబత్తుల తయారీ విధానాన్ని నేర్పించి ఖైదీల చేతే




స్వయంగా ఉత్పత్తి చేపించామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఖైదీలకు ఉపాధి లభించడమే కాకుండా వినియోగదారులకు ఆరోగ్యకరమైన సువాసనలతో కూడిన అగరబత్తులు అందుతున్నాయని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా భవిష్యత్తులో జ్యూట్ చేతి సంచుల తయారీని కూడా భద్రాచలం స్పెషల్ సబ్ జైల్లో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే యాత్రికులకు అందుబాటులో ఉండేలా ఈ హెర్బల్ అగరబత్తులను విక్రయించడంతో పాటు, ప్రతి సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో కూడా స్టాల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అగరబత్తుల విక్రయం ద్వారా వచ్చే లాభాలు పూర్తిగా ఖైదీలకే అందుతాయని, విడుదల అనంతరం వారు సాధారణ జీవితం గడపడానికి ఇది దోహదపడుతుందని జిడుగు ఉపేందర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జైలు శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# రైతులకు స్థిర ఆదాయానికి సమీకృత వ్యవసాయం ఉత్తమ మార్గం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**పాల్వంచ, ఫిబ్రవరి 2,ప్రజా జ్యోతి:** రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయం సాధించేందుకు సమీకృత వ్యవసాయ విధానం ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగు గ్రామంలో రైతు పడిగా ప్రశాంత్ ఏర్పాటు చేసిన సమీకృత వ్యవసాయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అమలు చేస్తున్న సమీకృత, ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆయన పరిశీలించారు. ఈ సమీకృత వ్యవసాయ కేంద్రంలో ఆకుకూరలు, మునగతో పాటు వివిధ రకాల పండ్ల మొక్కలను పూర్తిగా డ్రిప్ ఇరిగేషన్ విధానంలో సాగు చేస్తున్న తీరును కలెక్టర్ ప్రశంసించారు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నందుకు రైతు పడిగా ప్రశాంత్‌ను అభినందించారు. అదేవిధంగా యూనిట్‌లో కొనసాగుతున్న కొర్రమీను చేపల పెంపకం, మేకల పెంపకం, బ్యాక్‌యార్డ్ మదర్ యూనిట్, డక్స్ యూనిట్‌లను పరిశీలించి, వాటి నిర్వహణపై రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ తరహా సమీకృత వ్యవసాయ యూనిట్లు జిల్లాలోని ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు. అనంతరం మైలవరం గ్రామంలో రైతు మాడె కృష్ణవేణి ఏర్పాటు చేసిన కౌజు పిట్టల యూనిట్‌ను కలెక్టర్ సందర్శించారు. ఈ యూనిట్‌ను కేవలం రూ.25,000/- తక్కువ పెట్టుబడితో షెడ్ నిర్మాణం, ఫెన్సింగ్, కౌజు పిల్లలు, ఫీడ్ , అవసరమైన పరికరాలతో ఏర్పాటు చేసిన విధానాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. తక్కువ పెట్టుబడితో గ్రామీణ మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ యూనిట్లను జిల్లాలో విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని , జిల్లాలో ఈ విధంగా 500 కౌజు పిట్టల యూనిట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మైలవరంకి గ్రామానికి చెందిన యువ రైతు కుంజా సందీప్



అమలు చేస్తున్న ప్రకృతి సేంద్రియ వ్యవసాయ విధానాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అనేక రకాల సమీకృత పంటల సాగుతో పాటు జీవామృతం, పంచగవ్య వంటి సేంద్రియ ఎరువుల తయారీ యూనిట్లను పరిశీలించి, సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరిగి, సాగు ఖర్చులు తగ్గడంతో పాటు రైతులకు దీర్ఘకాలిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, సమీకృత వ్యవసాయ విధానం రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయాన్ని అందించే ఉత్తమ మార్గమని తెలిపారు. ఒకే వ్యవసాయ క్షేత్రంలో పంటల సాగుతో పాటు పశుపోషణ, పక్షుల పెంపకం, చేపల పెంపకం వంటి అనుబంధ కార్యకలాపాలను సమన్వయంతో చేపట్టడం వల్ల సాగులోని ప్రమాదాలు తగ్గి లాభాలు పెరుగుతాయని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగునీటి పద్ధతుల వినియోగంతో నీటి వృథా తగ్గి దిగుబడులు మెరుగుపడతాయని అన్నారు. తక్కువ పెట్టుబడితో కౌజు పిట్టల యూనిట్లు, బ్యాక్‌యార్డ్ యూనిట్లు, సేంద్రియ వ్యవసాయం వంటి కార్యక్రమాలు గ్రామీణ యువత, మహిళలకు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. జిల్లాలో ఈ తరహా మోడల్ యూనిట్లను విస్తృతంగా ఏర్పాటు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య,సంబంధిత శాఖల అధికారులు, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించాలి

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**పాల్వంచ, ఫిబ్రవరి 2,ప్రజా జ్యోతి:** పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని గ్రామంలో గల పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ను సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆకస్మికంగా సందర్శించారు ,ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో ఉంచుకోవాలని అన్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.వర్టికల్స్ వారీగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రమాద నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం అక్కడ విధులలో ఉన్న సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు

# మైనారిటీలకు 10 శాతం పదవులు కేటాయించాలి

**మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా**

**కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 2,ప్రజా జ్యోతి:** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 11 న జరుగనున్న 116 మున్సిపాలిటీ, 7 కార్పొరేషన్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన స్థానాల్లో మైనారిటీ వర్గాలవారికి 10 శాతం చైర్మన్, చైర్ పర్సన్, మేయర్ పదవులలో ఎన్నుకునేందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి సహాయ సహకారాలు అందించాలని మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లను కోరారు,



సోమవారం పాలంలో జరిగిన సమావేశంలో యాకూబ్ పాషా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మైనారిటీ వర్గాలు కీలక పాత్ర పోషించారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు మైనారిటీలకు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దపీట వేశాయని గుర్తు చేసారు. అదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా మైనారిటీలు రాజకీయంగా ఎదిగేందుకు తగుసహకారం అందించాలని కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు దృష్టికి తీసుకెళ్తున్నట్లు యాకూబ్ పాషా తెలిపారు.

# అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుపై సమావేశం



**చర్ల, ఫిబ్రవరి 02:(ప్రజా జ్యోతి ) :** చర్ల మండలంలో సోమవారం మండల కేంద్రంలోని శ్రీనివాస కళ్యాణం మండపంలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో దళితరత్న, మహానాడు రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తోటమల్ల రమణమూర్తి, ఎడెల్లి గణపతి మాట్లాడుతూ మండల మాల మహానాడు ప్రముఖ సీనియర్ నాయకులు తడికల లాలయ్య, కొంగూరు నరసింహారావు( రిటైర్డ్ ఉపాధ్యాయులు), కొంగూరు రమణారావు, దొడ్డ ప్రభుదాస్ మోతుకూరి వెంకటేశ్వర్లు, మండల గౌరవాధ్యక్షులు మోతుకూరి ప్రభాకర్ రావు సలహాలు సూచనలతో మండల పరిధిలోని తేగడ వై జంక్షన్ వద్ద అంబేద్కర్ కాంస్య విగ్రహం త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు, దీనికిగాను విగ్రహావిష్కరణ కమిటీ, ఆహ్వాన కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో జరగబోయే అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పలు జిల్లాల నాయకులు, జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన మాలమహానాడు నాయకులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ అనంతరం జిల్లా మాలల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు నిట్ట అబ్బులు , రూంజా సుమన్ , కొంగూరు సత్యనారాయణ ,ఇప్పా ప్రభుదాసు , చీదరగడ్డ రవి గారు, కొంగూరు శ్యామసుందర్ , జెట్టి వెంకటేశ్వర్లు , తోకల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత



**టేకులపల్లి,ఫిబ్రవరి02, ప్రజాజ్యోతి:** బోడు గ్రామపంచాయతీలో పిఎసిఎస్ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని బోడు సర్పంచ్ పొదెం స్వరూప,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోమవారం ఎమ్మార్వో వీరభద్రంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బోడు గ్రామపంచాయతీ పరిసర గ్రామాలను ప్రాంత ప్రజలకు దూరాబారం తగ్గి మందు కట్టలు ఎరువులు తీసుకోవడానికి దగ్గరగా ఉంటుందని అధికారులు రైతుల బాగోగులు దృష్టిలో పెట్టుకొని స్థలాన్ని మంజురు చేయించాలని ఆమె కోరారు. గుట్టల చెరువు దారిలోని కొత్త గ్రామపంచాయతీ భవనం పక్కన ఉన్నటువంటి ఏడు గంటల స్థలమును ఉన్నట్లు ఎమ్మార్వోకు చూపించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ గ్రామస్తుల సమక్షంలో చూపించిన భూమిని సర్వేర్ వచ్చి సర్వే చేసి భూమి సర్వే నెంబర్ 82/అ భూమిని గ్రామస్తుల కోరిక మేరకు గ్రామ అభివృద్ధి కొరకు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూక్య సైదులు, పోతుగంటి వీరభద్రం, కుంజ సాంబయ్య, సుధీర్, బొడ్డుపల్లి రమేష్, పూణేం వెంకటేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా ప్రభావిత గ్రామాల్లో ఆరోగ్య శిబిరం

**చర్ల, ఫిబ్రవరి 02:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని మలేరియా ప్రభావిత గ్రామాలైన వెంకట చెరువు , కందిపాడు, క్రాంతి పురం గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలను నిర్వహించటం జరిగినది. వైద్య సిబ్బంది ఇంటి ఇంటికి తిరిగి ఇంటి పరిసరాలను పరిశీలించి వారానికి మించి నీటి నిలవలను ఉంచరాదని ,దోమలు కుట్టకుండా దోమతేరలు కట్టుకోవాలని జ్వరం వచ్చిన వెంటనే అశ్రద చేయకుండా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం కి వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలని తెలియ జేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మారావు, హెల్త్ సూపర్వైజర్ రామ్ ప్రసాద్ ,మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రామకృష్ణ,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ గీత,తులసి, హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు, నరసింహారావు, స్వరూప,అనుసూర్య, హైమావతి, సౌజన్య ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు .






# చర్లలో జిల్లా వైద్యాధికారి పర్యటన

**చర్ల, ఫిబ్రవరి 02:(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారం రాథోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చర్ల (కొయ్యూరు)ను సందర్శించారు. చర్ల ,సత్యనారాయణపురం రెండు ప్రాథమిక ఆరోగ్యాంకేంద్రాల సిబ్బంది తో అన్ని ప్రోగ్రామ్స్ మీద రివ్యూ మీటింగ్ నిర్వహించారు . ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ఎక్కడైతే జ్వరాలు నమోదు అవుతున్నాయో ఆ గ్రామంలో ప్రతిరోజు ఇంటింటికి సర్వే నిర్వహించి జ్వర నమోదు చేయాలి అని ఆ గ్రామంలో లో హెల్త్ క్యాంప్ నిర్వహించాలి అని అన్ని గృహాలు సందర్శించి ఫ్రైడే డ్రై డే నిర్వహించాలి అని అన్నారు. అన్ని జ్వరాలకు రక్త నమూన తప్పక సేకరించి పరీక్షకు పంపించాలి అని ప్రతి ఫీవర్ కేసు ని తగ్గేంత వరకు ఫాలో అప్ చెయ్యాలి అని చెప్పారు. ఆశ కార్యకర్తలు ఫ్రైడే డ్రై డే తప్పకుండా ఫార్మెట్ ప్రకారం చేయాలని తెలియజేసారు .ఫీవర్ కేసు విషయం నిర్లక్ష్యం చేసిన సిబ్బంది పై చర్యలు తీసుకోవటం జరుగుతుంది అని అన్నారు. గర్భవతులను నార్మల్ డెలివరీకి ఏ విధంగా ప్రోత్సహించాలో తెలియజేశారు. అనంతరం చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించి తగు సూచనలు ఇవ్వటం జరిగినది. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ స్పందన, డిప్యూటీ డి. ఆమ్. అండ్ హెచ్ ఓహ్ డాక్టర్ శ్రీధర్,సత్యనారాయణ పురం వైద్యాధికారి డాక్టర్ దివ్య నయన, మొబైల్ డాక్టర్ సచిన్, హోమియో డాక్టర్ పూజ ,డి పి ఎం ఓహ్ మోహన్,సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మా రావు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# చెన్నంపాడులో వైద్య శిబిరం

**చర్ల, ఫిబ్రవరి 02:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సోమవారం చెన్నంపాడు గ్రామంలో డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం లో గ్రామంలో ఇంటింటికి రాపిడ్ ఫీవర్ సర్వే చేస్తూ డ్రై డే కార్యక్రమాలు చేయించారు. జ్వరాలు వస్తే అశ్రద్ధ చెయ్యకుండా పి హెచ్ సి రావాలి అని అన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయి అని అన్నారు . పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీళ్లు నిల్వలేకుండా చూసుకోవలని దోమ తెరలను వినియోగించుకోవలని ఎల్లపుడు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని చెప్పడం జరిగింది. జ్వరంతో బాధపడుతున్న నలుగురికి ఆర్ డి టి మలేరియా పరీక్షలు చేయగా వారికి మలేరియా లేదని నిర్ధారించి వారికి మాములు జ్వరం మందులు ఇవ్వడం జరిగింది. గర్భిణీ స్త్రీలకు పరీక్షలు చేసారు . ఈ శిబిరం లో 48 మందికి సాధారణ వ్యాధులకు మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోడాక్టర్ నగేష్ మెడికల్ ఆఫీసర్,బాబురావు హెచ్ ఈ ఓ,సంధ్య ఎమ్ హెల్ హెచ్ పి,కవిత ఏ ఎన్ ఎమ్, సుబ్బారావు హెల్త్ అసిస్టెంట్,వరప్రసాద్, హెల్త్ అసిస్టెంట్,దేవి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .



# మావోయిస్టుల డంప్ స్వాధీనం



**చర్ల, ఫిబ్రవరి 02:(ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో నక్సల్ ప్రభావిత అబుజ్మద్ ప్రాంతంలో భద్రతా దళాలు భారీ విజయాన్ని సాధించాయి. నారాయణపూర్ పోలీసులు, డి ఆర్ జి, ఐ టి బీ పీ యొక్క 53వ బెటాలియన్ సంయుక్త బృందం జరిపిన ఇంటెన్సివ్ సెర్చ్ ఆపరేషన్ సందర్భంగా ఒక పెద్ద నక్సల్ ఆధారిత డంప్‌ను స్వాధీనం చేసుకుంది. ఈ ఆపరేషన్ సందర్భంగా, ఐ టి బీ పై బాంబు డిస్పోజల్ స్క్వాడ్ శోధన సమయంలో దొరికిన ప్రెషర్ కుక్కర్ ఐ ఈ డి ని అక్కడికక్కడే సురక్షితంగా నిర్వీర్యం చేసింది . నివేదికల ప్రకారం, మడోడా భోటోర్ గ్రామాల మధ్య దట్టమైన ప్రవేశించలేని అడవులలో ఉమ్మడి సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు . ఈ ప్రాంతం చాలా కాలంగా నక్సలైట్ కార్యకలాపాలు కదలికలకు ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో నక్సలైట్ల ఉనికి స్థానం గురించి భద్రతా దళాలకు గతంలో సమాచారం అందింది. శోధన సమయంలో అడవిలో భూగర్భంలో దాగి ఉన్న నక్సలైట్ డంప్‌ను స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలు రోజువారీ ఉపయోగించే వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువులలో పెద్ద సంఖ్యలో డిటోనేటర్లు, డ్రమ్స్, రేషన్లు, పాత్రలు, దుస్తులు ఇతర ముఖ్యమైన వస్తువులు ఉన్నాయి. ప్రాథమిక దర్యాప్తులో నక్సలైట్లు ఈ డంప్‌ను ఉపయోగించి చాలా కాలం పాటు అడవిలో మకాం వేసి భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకునే కుట్రలో భాగంగా ఉన్నారని తెలుస్తోంది. అత్యంత కీలకమైన విషయం ఏమిటంటే, భద్రతా దళాలకు హాని కలిగించే ఉద్దేశ్యంతో నక్సలైట్లు అమర్చిన ప్రెషర్ కుక్కర్ ఐ ఈ డి కూడా ఈ సోదాల్లో కనుగొనబడింది. ఐ టి బీ పీ యొక్క బి డి ఎస్ బృందం, అత్యంత జాగ్రత్తగా వ్యవహరించి ఐ ఈ డి ని అక్కడికక్కడే సురక్షితంగా నిర్వీర్యం చేసింది. ఈ ఆపరేషన్ ఒక పెద్ద నక్సలైట్ కుట్రను భగ్నం చేసి వారి లాజిస్టికల్ నెట్‌వర్క్‌కు తీవ్ర దెబ్బ తగిలిందని భద్రతా అధికారులు చెబుతున్నారు. నక్సలైట్ కదలికలు, సరఫరా మార్గాలు నెట్‌వర్క్‌ల గురించి కీలకమైన సమాచారాన్ని సేకరించడానికి స్వాధీనం చేసుకున్న పదార్థం యొక్క వివరణాత్మక పరిశీలన జరుగుతోంది అని ప్రస్తుతం ఈ ప్రాంతంలో అదనపు నిఘా ఉంచబడుతోంది అని చుట్టుపక్కల ప్రాంతాలలో శోధన కార్యకలాపాలు ముమ్మరం చేయబడ్డాయి అని నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ నిరంతరాయంగా కొనసాగుతుందని భవిష్యత్తులో ఈ ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించడానికి ఇటువంటి కార్యకలాపాలు నిర్వహించబడతాయని భద్రతా దళాలు స్పష్టం చేశాయి.

# మూడు జాతీయ సెమినార్లకు బ్రోచర్ విడుదల



**పాల్వంచ, ఫిబ్రవరి 2,ప్రజాజ్యోతి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), పాల్వంచలో నిర్వహించనున్న మూడు జాతీయ స్థాయి సెమినార్లకు సంబంధించిన బ్రోచర్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతులమీదుగా ఆవిష్కరించి, ఈ సెమినార్ కార్యక్రమాలకు హాజరుకావాలని కళాశాల బృందం సోమవారం ఆహ్వానించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి సెమినార్లు విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులకు జ్ఞాన మార్పిడి, పరిశోధనా దృక్పథం విస్తరణకు దోహదపడతాయని పేర్కొంటూ, కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా కళాశాల ప్రతినిధులు కేటీపీఎస్ 5-6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం. ప్రభాకర్ రావు ని కలసి, కళాశాలలో నిర్వహించనున్న జాతీయ స్థాయి సెమినార్లకు హాజరుకావాలని ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఈ అకాడమిక్ కార్యక్రమాల నిర్వహణను అభినందిస్తూ, విద్యార్థులకు ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ , కామర్స్ జాతీయ సెమినార్ కన్వీనర్ పారెల్లి శ్రీనివాస్ మ్యాథమెటిక్స్ జాతీయ సెమినార్ కన్వీనర్ శ్రీ పొట్లపు శ్రీనివాసరావు అలాగే అసిస్టెంట్ ప్రొఫెసర్ డి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం మాట్లాడుతూ, వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుండి అకాడమిషియన్లు, పరిశోధకులు, విద్యార్థులు ఈ మూడు జాతీయ స్థాయి సెమినార్లలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతంగా నిలపాలని కోరారు, , బ్రోచర్ ఆవిష్కరణకు సహకరించిన జిల్లా కలెక్టర్ , చీఫ్ ఇంజనీర్ కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు

## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

**టేకులపల్లి,ఫిబ్రవరి02,ప్రజాజ్యోతి:** కంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ఒత్తిడికి తలగ్గి, కార్మికులను బానిసలుగా మార్చే 'నాలుగు లేబర్ కోడ్స్'ను అమలులోకి తేవడాన్ని నిరసిస్తూ 2026, ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, రైతులు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున పాల్గనాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా సోమవారం తుమ్మలచేలక ప్రభుత్వ గోదాముల వద్ద ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ ఆధ్వర్యంలో కార్మికులచే సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డి. ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికులను నిరాయుధలను చేసి పెట్టుబడుదారులు పారిశ్రామికవేత్తలు కార్పొరేటర్లకు అనుగుణంగా మార్పులు తీసుకొచ్చారని ఆయన ఆరోపించారు. విరోచితంగా పోరాడి ప్రాణత్యాగాలతో సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబరు కోడులను తీసుకువస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహ రించుకునేలా కార్మిక వర్గం ప్రతిఘటనకు పూనుకోవాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఊకే సురేష్, భూక్య మహేష్,బన్సీ, మోతిలాల్, బాదావత్ రవి, బిచ్చు,గుగులోతు బన్సీ, భూక్య రవి తదితరులు పాల్గొన్నారు.



# పినపాక ఎంపీడీవో గా వెంకటేశ్వరరావు

**పినపాక,ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి):** పినపాక ఎంపీడీవో గా కంటిపూడి వెంకటేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గత మూడు సంవత్సరాలుగా పినపాక ఎంపీవో గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన సోమవారం ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఎంపీడీవో గా పనిచేస్తున్న సంకీర్త్ దీర్ఘకాలిక సెలవు పై వెళ్లడంతో ఆయన జిల్లా కలెక్టర్ ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అందజేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను కలిశారు.

# 8మంది బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలి

**కేంద్రబడ్జెట్లో ఎస్సీ,ఎస్టీలకు అన్యాయం**

**గద్దల రమేష్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్**



**పాల్వంచ, ఫిబ్రవరి 2,ప్రజా జ్యోతి:** కేంద్ర ప్రభుత్వం ఆదివారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ విమర్శించారు, సోమవారం పాల్వంచలో జరిగిన సమావేశంలో బడ్జెట్ పై రమేష్ మాట్లాడుతూ అత్యంత వెనకబడిన ఈవర్గాలకు బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వకపోవడం సామాజిక న్యాయస్ఫూర్తిని దెబ్బతీయటమేనని అన్నారు, బడ్జెట్ మొత్తాన్ని పరిశీలిస్తే దళితులకు, ఆదివాసులకు వెనకబడిన వర్గాల అభ్యున్నతపై కేంద్ర ప్రభుత్వంనికి కనీస చిత్తశుద్ధి కూడా లేదన్న విషయం స్పష్టంగా తెలుస్తుందని మండిపడ్డారు, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలు ఉండి కూడా రాష్ట్రానికి నిధులు తీసుకురావటంలో విఫలమయ్యారని అన్నారు, తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పి 8 మంది ఎంపీలు రాజీనామా చేయాలని గద్దల రమేష్ డిమాండ్ చేశారు

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**మున్సిపాలిటీ ప్రచారంలో సందడి చేసిన జబర్దస్త్ టీమ్**

**అశ్వారావుపేట, ఫిబ్రవరి 02, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని జబర్దస్త్ టీం సభ్యులు గడ్డం నవీన్, చిట్టిబాబు అన్నారు. సోమవారం 5వ వార్డ్ లో కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న కొట్టే నాగ సునీత తరఫున వారు విస్తృత ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధితోపాటు కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మున్సిపాలిటీలో ఎటువంటి అభివృద్ధి కనిపిస్తుందో ప్రజలకు వివరించారు. ప్రచారం నిర్వహిస్తూనే జబర్దస్త్ టీమ్ ప్రజలు ఫోటోలు దిగుతూ సందడి చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణను కలిశారు.



# జిల్లాలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు





**కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 2,ప్రజా జ్యోతి:** ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ ప్రాక్టికల్ పరీక్షలు సోమవారం నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలో ఏర్పాటు చేసిన వివిధ పరీక్షా కేంద్రాలలో ప్రాక్టికల్ పరీక్షలను ప్రశాంతంగా, నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షలలో ఉదయం సెషన్లో జనరల్ కోర్సుల్లో 974 మంది విద్యార్థులకు గాను 948 మంది హాజరుకాగా 26 మంది గైర్హాజరయ్యారు. వొకేషనల్ కోర్సుల్లో 1,381 మందికి గాను 1,324 మంది పరీక్షలకు హాజరుకాగా 57 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 2,365 మందికి గాను 2,182 మంది హాజరై 83 మంది గైర్హాజరయ్యారు. అదేవిధంగా మధ్యాహ్నం సెషన్లో జనరల్ కోర్సుల్లో 703 మందికి గాను 685 మంది హాజరై 17 మంది గైర్హాజరయ్యారు. వొకేషనల్ కోర్సుల్లో 1,362 మందికి గాను 1,296 మంది హాజరై 66 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 2,065 మందికి గాను 1,982 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 83 మంది గైహాజరయ్యారని డీఈవో తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షల ప్రారంభ సందర్భంగా జిల్లాలోని మణుగూరు, ఏదూల బయ్యారం, భద్రాచలం ప్రాంతాలలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్న కళాశాలలను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ల్యాబ్ సదుపాయాలు, హాజరు నమోదు విధానం, ప్రశ్నపత్రాల గోప్యత, తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం , ఇంటర్మీడియట్ విద్యామండలి మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కళాశాల యాజమాన్యాలకు, పరీక్షా సిబ్బందికి సూచనలు చేశారు. మిగిలిన రోజుల్లో కూడా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను ఇదే విధంగా శాంతియుతంగా, నిర్వహిస్తామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.

## ఉపాధి పనిదినాలు పెంచాలి.. 200 రోజులు కల్పించాలి: సీపీఐ(ఎం)

**అన్నపురెడ్డిపల్లిలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన**



**అన్నపురెడ్డిపల్లి. ఫిబ్రవరి 2, ప్రజాజ్యోతి:** కేంద్ర ప్రభుత్వం ఎంఎన్ఆర్ఈజీపీ పథకంలో మార్పులు చేస్తూ నూతన ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ వామపక్ష పార్టీలు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజివిక మిషన్ (గ్రామీణ్) బిల్లు2025' పేరుతో మార్చే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ మార్పుల వల్ల గ్రామీణ కూలీలకు ఉపాధి అవకాశాలు తగ్గే ప్రమాదం ఉందన్నారు. గతంలో ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో నిధులు అందేవని, నూతన విధానంలో కేంద్రం 60 శాతం మాత్రమే భరిస్తూ మిగిలిన 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాపై భారం పెరిగి పనిదినాలు తగ్గే అవకాశం ఉందన్నారు. నూతన పథకాన్ని ఉపసంహరించుకుని ఉపాధి కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వయస్సులోనే కరాటేలో సత్తా చాటుతున్న సోదరిసోదరులు



**దమ్మపేట, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):** అతి చిన్న వయస్సులోనే కరాటేలో అసాధారణ ప్రతిభను కనబరుస్తూ వరుస విజయాలతో మెడల్స్ సాధిస్తూ నాగుపల్లి గ్రామానికి, దమ్మపేట మండలానికి గర్వకారణంగా నిలుస్తున్నారు బొర్రా సాత్విక, బొర్రా సుశాంత్. నాగుపల్లి గ్రామానికి చెందిన, ఖమ్మంలో అసిస్టెంట్ లైన్మెన్గా పనిచేస్తున్న బొర్రా ప్రసాద్, మహాలక్ష్మి దంపతుల కుమార్తె బొర్రా సాత్విక (12 సంవత్సరాలు, ఆరవ తరగతి), కుమారుడు బొర్రా సుశాంత్ (10 సంవత్సరాలు, ఐదవ తరగతి) ఖమ్మం బీబీఎం హై స్కూల్లో విద్యనభ్యసిస్తూ కరాటేలో అద్భుత ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. ఫిబ్రవరి 1వ తేదీన వరంగల్లోని పోచమ్మ గుడి సమీపంలోని ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్లో బాలికలు, బాలుర విభాగాల్లో ఇద్దరూ గోల్డ్ మెడల్స్ సాధించి తమ సత్తాను చాటుకున్నారు. అలాగే జనవరి 4వ తేదీన ఖమ్మంలోని న్యూ విజన్ స్కూల్లో నిర్వహించిన సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్లోనూ గోల్డ్ మెడల్స్ గెలుచుకున్నారు. వీరి విజయాలకు పాఠశాల యాజమాన్యం కాంతారావు, కరాటే కోచ్ సి.హెచ్. రమేష్, నాగుపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు కందిమళ్ళ లక్ష్మీనారాయణ, సర్వేశ్వరరావు, దేశిరెడ్డి శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ సాత్విక, సుశాంత్లను అభినందించారు.



## ఆయుర్వేదిక వైద్యుడు అకాల మరణం బాధాకరం - ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి,ఫిబ్రవరి02, ప్రజాజ్యోతి:** మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో ఆయుర్వేదిక వైద్యుడు బొర్ర రామారావు గుండెపోటుతో అకాలగా మరణించడం బాధాకరం అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య బొమ్మనపల్లి గ్రామానికి విచ్చేసి వైద్యుడి పార్థివ దేహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఎమ్మెల్యే భగవంతుని కోరుకున్నారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర ధర్మయ్య గౌడ్,దోర్నాల విజయ మోహన్ రావు, యాసారపు నర్సయ్య గౌడ్, మాలోత్ నాను నాయక్, నారందాసు నరసింహారావు, జీ.కొత్తతండా గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మాలోత్ కుమార్ నాయక్, కొండాల సంతోష్,లావుడియా సురేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

## దశదినకర్మ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ జడ్పీటిసి పైడి



**దమ్మపేట, ఫిబ్రవరి.02,(ప్రజాజ్యోతి):** సత్తుపల్లి చెందిన ప్రముఖ బంగారు షాపు యజమాని మల్లూరు వాసు దశదినకర్మ కార్యక్రమం సోమవారం సత్తుపల్లిలో వారి స్వగృహంలో నిర్వహించగా, ఈ కార్యక్రమంలో దమ్మపేట మాజీ జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని మల్లూరు వాసు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు తెలిపారు. అలాగే దమ్మపేట మండలం ఎర్రగుంపు గ్రామానికి చెందిన తాటి చిన్న ముత్యాలరావు దశదినకర్మ కార్యక్రమంలో కూడా పైడి వెంకటేశ్వరరావు గారు పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, కూసంపూడి శ్రీనివాసరావు, భద్రయ్య, దొడ్డ నాగేశ్వరరావు, సోయం వీరభద్రం, తాటి పోతురాజు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి చేశాం.. ఆదరించండి



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 02, ప్రజాజ్యోతి :** అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే వంద పడకల హాస్పటల్, సెంట్రల్ లైటింగ్, కోర్టు వంటి ఎంతో అభివృద్ధి సాధించామని, మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మున్సిపాలిటీ సమన్వయకర్త ఉప్పల వెంకటరమణ తో కలిసి ఆయన మున్సిపాలిటీ చైర్ పర్సన్ అభ్యర్థి కాసాని నాగశేష పద్మ స్వగృహంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ మేము ఎవరిపైన వ్యక్తిగతంగా విమర్శలు చేయట్లేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన మోసపూరిత హామీలపైనే ప్రశ్నిస్తున్నామన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని కోరుకుంటున్నామని అధికారులు ఒంటెద్దు పోకడలు పోకుండా తమ విధులు నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపాలిటీలో ఓట్లు అడిగేటప్పుడు ఈ రెండు సంవత్సరాలు ఏం చేశారో చెప్పి ఓట్లు అడగాలన్నారు

**ఉచితబస్ తప్ప మీరు ఇచ్చిన హామీల అమలేది... ఉప్పల వెంకటరమణ మున్సిపాలిటీ సమన్వయకర్త**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి 6 గ్యారంటీలు, 420 హామీలు అంటూ మోసపూరిత వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేశాయని బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ ఇంచార్జ్ వెంకటరమణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధం అంటేనే రేవంత్ రెడ్డి మోసం అంటేనే కాంగ్రెస్ పార్టీల ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో పాలన సాగుతుందన్నారు. మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలైనా కాంగ్రెస్ పార్టీ ఏం సాధించలేక పోయిందన్నారు. కెసిఆర్ అంటే భరోసా అని ప్రజలకు ఒక నమ్మకం ఉందని ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందించిన ఘనత ఆయనకే చిందింది అన్నారు. మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి అధికారం ఇస్తే 100 రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నామన్నారు. అధికారులు కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా పనిచేస్తున్నారని 9, 12 వార్డులపై కంప్లైంట్ ఇస్తే కనీస స్పందన లేదన్నారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అధికారులు ఎవ్వరైనా పరిధి దాటి వ్యవహరిస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 2, (ప్రజా జ్యోతి):** ప్రజల సమస్యలకు మొదటి ప్రాధాన్యతను కేటాయించి సమస్యలపై వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి కృషి చే యాలని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ సంబంధిత పోలీస్ అధి కారులను ఆదేశించారు. సో మవారం పోలీసు ముఖ్య కా ర్యాలయం లో జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపిఎస్ సమక్షం లో ప్రజా ఫిర్యాదుల రోజు ని ర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివ చ్చి తమ సమస్యలను నేరుగా జిల్లా ఎస్పీకి విన్న వించుకున్నా రు. ప్రజా సమస్యలను విన్న జి ల్లా ఎస్పీ వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి, వెంట నే పరిష్కరించాలని సూచించా రు. ప్రజా సమస్యలను నిర్ల క్ష్యం చేయవద్దని, త్వరితగతిని పరిష్కరించినప్పుడు పోలీసు వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం మరింత పెంపొందించ బడు తుందని తెలిపారు. సోమ వారం 34 ఫిర్యాదులను స్వీక రించి వెంటనే వాటిని పరిష్క రించాలని ఆదేశించారు. వ చ్చిన ఫిర్యాదులలో భార్య భర్త ల సమస్యలు, కుటుంబ తగా దాలు, భూ సమస్యలు, కౌన్సి లింగ్ లు ఉన్నాయి. జిల్లా వ్యా ప్తంగా ఎలాంటి అసాంఘిక కా ర్యకలాపాలపై సమాచారం



ఉ న్నా, సమస్యలు ఉన్నా 8712 659973 నంబర్ కి వాట్సాప్ ద్వారా సమాచారం అందజే యవచ్చని, సమాచారం అం దించిన వారి వివరాలు గో ప్యంగా ఉంచ బడతాయని తె లిపారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల వి భాగం అధికారిని జైస్వాల్ కవి త, సిబ్బంది వామన్, తదితరు లు పాల్గొన్నారు.




# విద్యుత్ ఇంజనీర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

**హెచ్ఆర్ డైరెక్టర్ కు ఇంజనీర్ల సంఘం వినతి**

**పాల్వంచ :ఫిబ్రవరి 2: ప్రజా జ్యోతి:** నవ తెలంగాణ గణపురం టీఎస్ జెన్కో లో పనిచేస్తున్న విద్యుత్ ఇంజనీర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హెచ్ఆర్ డైరెక్టర్ ఎస్ వి. కుమార్ రాజుకు సోమవారం తెలంగాణ విద్యుత్ ఇంజనీర్ల సంఘం. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఎన్ భాస్కర్. ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. విద్యుత్ ఇంజనీర్లు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ 1999నుండి 2004 మధ్యకాలంలో రిక్రూట్ అయిన ఇంజనీర్ల ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగం వలె ఈపీఎఫ్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు,. కె టి పి ఎస్ పాల్వంచ. కె టి పి పి. చెల్పూర్. ఆర్ టి ఎస్ రామగుండం. ప్రాంతంలో సమృద్ధిగా బొగ్గు. నీరు వనరులు పుష్కలంగా ఉన్నాయని వాటికి అనుగుణంగా నూతన విద్యుత్ కేంద్రం 800 మెగావాట్ల ప్లాంటును ఆయా ప్రాంతాలలో నెలకొల్పాలన్నారు. టీఎస్ జెన్కో లో ఖాళీగా ఉన్న సబ్ ఇంజనీర్. ఏ ఈ. ల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. త్వరలో చేపట్టనున్న ఇంజనీర్ల సాధారణ బదిలీల్లో తెలంగాణ స్థానికత కలిగిన తెలంగాణ ఇంజనీర్లకు విద్యుత్ సౌదా కు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలన్నారు. లేనిపక్షంలో తెలంగాణ ఇంజనీర్లకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు.

# ఘరానా లాజిస్టిక్స్ ఫ్రాంచసి మోసగాడు అరెస్ట్

ఒప్పు కున్నాడు. మోసానికి ఉపయో గించిన ఐఫోన్‌ను పంచనామా ద్వారా స్వాధీనం చేసుకున్నా రు. మోసపోయిన బాధితుల వివరాలు (స్థలం మొత్తం) ద్వారకనాథ్ బోయినపల్లి : రూ. 2,50,000 లు,శశికాంత్ మేడ్చల్ : రూ. 4,60,000 లు, ప్రవీణ్ కల్వకుర్తి రూ. 4,00,0 00, శివ వరంగల్ రూ. 4,00, 000 లు, వంశీ గౌడ్ నరసంపే ట్ రూ. 2,00,000, గౌతమ్ ఆ దోని : రూ. 4,00,000,హరికృష్ణ నేరేడిమేట్ : రూ. 3,00,000, రఘురాం మహబూబ్‌నగర్ రూ. 4,00,000, శ్రీను ఘటకేశ్వ ర్ రూ. 4,00,000,వెంకటేష్ కూ శాయిగూడ రూ. 4,00,000, ప వన్ హిందూపురం (ఏపీ) రూ. 2,00,000,పుష్పాంజలి చెన్నై : రూ. 2,00,000 గోపీచం ద్ రెడ్డి కూకట్పల్లి రూ. 19, 00,000 లు, మోసం చేసిన డ బ్బు మొత్తం వివిధ ప్రాంతాల కు చెందిన బాధితుల నుంచి సుమారు రూ. 40 లక్షలకు పై గా డబ్బులు మోసం చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. నిం దితుడిని రిమాండ్ నిమిత్తం కో ర్ట్ లో హాజరు పరచడం జరుగు తుందని టూ టౌన్ సీఐ కె. నా గరాజు తెలిపారు. కేసు దర్యా ప్తు కొనసాగు తోందని, ఇలాం టి ఫ్రాంచైజీలాజిస్టిక్స్ మోసా ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించా రు. ఈ కార్యక్రమం లో ఎస్సై వి ష్ణు ప్రకాష్, సిబ్బంది కోటేశ్వర రావు, నరేందర్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.